




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 31 ఆగస్టు 2025

పేజీలు 8


## సమిష్టి కృషితో
# డ్రగ్స్‌ను పారద్రోలుదాం

- డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్లు ఆవిష్కరణ
- ఈగల్ ఐజి ఆకె.రవికృష్ణ


మాట్లాడుతున్న ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదామని ఈగల్ ఐజి ఆకె రవికృష్ణ అన్నారు. శనివారం అశోక్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్‌పై జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆకె రవికృష్ణ విద్యార్థుల కు డ్రగ్స్‌పై అవగాహన కల్పించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని, సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ మిమ్మల్నే కాదు మీ కుటుంబాలను నాశనం చేస్తుం దన్నారు. బాల్యాన్ని బలి తీసుకుంటున్న డ్రగ్స్ మత్తులో పిల్లలపై అఘాయిత్యాలకు డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కుంటున్నారన్నారు. యువత తప్పుదోవ పడకూడదన్నారు. ప్రజల జీవితాలు, ఆరోగ్యాలతో చెలగాట మాడే డ్రగ్స్, గంజాయిలను సమిష్టిగా నిరోధించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్, గంజాయిని మిగతా 2లో

**కోసిగి మేజర్ న్యూస్:** ఈ సంవత్సరం ఎంతో ఆశతో ఉల్లిధర పలుకుతుందని అన్నదాతలు వేలాది ఎకరాల్లో ఉల్లిపంటను సాగుచేసుకోవడం జరిగింది. ఆ ఉల్లిపంటే అన్నదాత కంట్లో మంటలు తెప్పించి కన్నీరు కారిస్తున్న సంఘటన కోసిగి మండలంలో ఉల్లిరైతుల కష్టాలు కనిపిస్తున్నాయి. కోసిగి మండలంలో ప్రతి సంవత్సరం వేలాది ఎకరాలలో లక్షలు పెట్టుబడి పెట్టి ఉల్లిపంటను సాగుచేసుకోవడం జరుగుతూ ఉండేది. ప్రతి సంవత్సరం కోసిగి మండలం నుండి చెన్నైకు, హైదరాబాద్ వంటి మార్కెట్లకు అత్యధికంగా ఉల్లిని సరఫరాచేయడం జరిగుతుంది. దీనిలో భాగంగానే ఈసంవత్సరం కూడా పెద్దెతున ఉల్లిని సాగుచేసుకున్నారు. కొంతమంది రైతులు ఉల్లిని ఒక మడికి మిగతా 2లో


తడిసిన ఉల్లిపంటను ట్రాక్టర్‌తో తోలుతున్న రైతు

- ఉల్లి రైతుల కష్టాలు వర్ణాతీతం
- పొలంలోనే వదిలేస్తున్న ఉల్లిపంట
- క్వింటం రూ.వంద పలకని ఉల్లి

## అన్నదాత కంట్లో
# ఉల్లి మంట


మంచి దిగుబడిని చూపిస్తున్న రైతు జక్కనిగేని పెద్దఈరన్న


పొలంలోనే వదిలేసిన ఉల్లిపంట

## బిగ్‌బాస్ షోకు కర్నూలు అమ్మాయి

- అభినందించిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్


2లో
ప్రియాశెట్టిని అభినందిస్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

## స్త్రీశక్తి పథకం మహిళలకు వరం

ర్యాలీ నిర్వహించిన మంత్రి బిసి , మహిళలు


2లో
మహిళలతో ర్యాలీలో పాల్గొన్న మంత్రి బి.సి

## రంగస్థలానికి ఆదరణ పెరగాలి

- 24 గంటలు నిర్విరామ ఏకపాత్రల పోటీలు
- చరిత్రలో నిలిచిపోనున్న టీజీవీ కళాక్షేత్రం
- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

2లో

జ్యోతిప్రజ్వోలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీజీ.వెంకటేష్

# సమసిన వివాదం..విరమించిన ధర్నా

- ప్రశాంత వాతావరణంలో కొనసాగిన వినాయక నిమజ్జనం


పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు పట్టణంలో కొనసాగుతున్న ఉద్రిక్తత సమసిపోయింది. దీంతో హిందువులు పోలీసు స్టేషన్ వద్ద చేస్తున్న ధర్నాను సాయంత్రం 6:30 గంటలకు విరమించారు. వివారాల్లోకి వెళ్లితే వెలుగోడు పట్టణంలో నిమజ్జనం సందర్భంగా ఏర్పడిన ఉద్రిక్తత శనివారం కొనసాగింది. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎస్సీ కాలనీలో చర్చి వద్ద డప్పు వాయిద్యాలు కొట్టాలనే విషయంపై హిందువులు, క్రిస్టియన్ల మధ్య గొడవ జరిగింది. డప్పులు కొడతామని హిందువులు గతంలోని నిబంధనను ఇప్పుడు ఎందుకు అంటూ వాదించారు.క్రిస్టియన్లు డప్పులు చర్చి వద్ద కొట్టకూడదని వాదించారు. దీంతో గణేష్ నిమజ్జనం రాత్రి ఆగిపోయింది. విగ్రహాలను ఎక్కడివి అక్కడ ట్రాక్టర్ ట్రాలీలో వదిలి హిందువులువెళ్లిపోయారు. పోలీసులు విగ్రహాలను బోయరేవుల వద్ద గాలేరు వాగులో నిమజ్జనం చేశారు. దీంతో ఆగ్రహించిన హిందువులు శనివారం భారీ ర్యాలీగా పోస్టాఫీసు నుంచి బయలుదేరి పోలీసు స్టేషన్‌ను ముట్టడించారు. పోలీసు స్టేషన్ ముందు రోడ్డుపై ఉదయం 11 గంటల నుంచి ఇప్పటి మిగతా 2లో


కొలాటంగా వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్న దృశ్యం

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**బుధవార్‌పేటశాఖ, కర్నూలు జిల్లా**

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/8(6)

దిగువ వారికి తేది: 26.08.2025

1ఏ). శ్రీ **వి.కార్తీక్ కుమార్** (దరఖాస్తుదారు) తండ్రి: శ్రీ వి.సురేష్ బాబు, ఫ్లాట్ నెం. 1,44-16-డి-1-సి, టిజివి నగర్, కార్తీక్ హాస్పిటల్ ప్రక్కన, సుంకేశుల రోడ్డు, కర్నూలు - 518002. సెల్ నెం. 8919196945

1బి). శ్రీమతి వైవివి శిరీష (సహ-దరఖాస్తుదారు) భర్త: **వి.కార్తీక్ కుమార్** ఫ్లాట్ నెం. 1,44-16-డి-1-సి, టిజివి నగర్, కార్తీక్ హాస్పిటల్ ప్రక్కన, సుంకేశుల రోడ్డు, కర్నూలు - 518002 సెల్ నెం. 9398989935

సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని రాబట్టుకొనుటకు శ్రీ **వి.కార్తీక్ కుమార్**కి చెందిన ఆస్తి అమ్మకం.

సెక్యూర్డ్ క్రెడిటార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **బుధవార్‌పేట** శాఖ (00531), వారు నిర్దేశించిన సమయంలోగా బకాయిలను చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద 21.06.2025 తేదీన డిమాండ్ నోటీస్ జారీ చేశారు. నిర్దేశించిన కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6/8 తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 22.08.2025న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, బ్యాంక్‌కు బకాయి పడిన మొత్తాన్ని మీరు చెల్లించలేదు. అందువలన ఈనోటీస్ అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ ఇ-వేలం విధానం ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించేందుకు మాకు తప్పని సరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది, సమయం మరియు ఇ-వేలం నిర్వహించే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడును.

అందువలన, అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ లోగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, బ్యాంక్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు మీరు చెల్లిస్తే చట్టంలోని సెక్షన్ 13(8) లో నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకొన వచ్చును.

ఆస్తి షెడ్యూలు: ప్రాధమిక/కొల్లెటరల్ సెక్యూరిటీలు:

కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కర్నూలు సబ్ రిజిస్ట్రేషన్ అధికార పరిధిలో, కర్నూలు నగర పాలక సంస్థ ఏరియా హద్దులలో, మామిదాలపాడు గ్రామం (గతంలో స్టాంటన్ పురం గ్రామ పంచాయితి) సర్వే నెం.116 లో ఖాళీ స్థలంలో భాగంగా ఉన్న 'మాలో హైట్స్' పేరు గల నివాస అపార్ట్‌మెంట్ లో 1372.6 చ.గజాల మొత్తం స్థలంలో షెడ్యూల్డ్ భూమిలో 30 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటాతో సహా, సూపర్ బిల్ట్ ఏరియా 1035 చ.అ (కామన్ ఏరియాతో కలిపి)తో 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం.206 ఆస్తి యావత్తు. ఇది **వి.కార్తీక్ కుమార్** S/o శ్రీ వి.సురేష్ బాబుకు చెందినది.
మాలో హైట్స్ అపార్ట్‌మెంట్ ప్రదేశం మరియు సరిహద్దులు: తూర్పు: ప్రతిపాదిత 60 అడుగు వెడల్పు రోడ్డు, పశ్చిమం: 30 అడుగు వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి: దక్షిణం: ఇతరుల భూమి.
రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.206 ప్రదేశం మరియు సరిహద్దులు:తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నెం. 201, పశ్చిమం : ఓపెన్‌టుస్కై, ఉత్తరం: ఓపెన్‌టుస్కై, దక్షిణం: డక్ట్, లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.205.
సేల్ డీడ్ నెం 8559/2023 తేదీ: 22.06.2023.

ప్రదేశం:కర్నూలు, తేది: 26.08.2025, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# సమిష్టి కృషితో డ్రగ్స్‌ను పారద్రోలుదాం

**(మొదటి పేజి తరువాయి)**



**పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఈగల్ ఐజి**

కట్టడి చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీం పేరుతో యాంటీ డ్రగ్స్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఎక్కడైనా గంజాయి సాగు, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినయోగం మొదలగు సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెం .1972కు సమాచారం అందించాలన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన అసిస్టెంట్ ఎక్సైజ్ కమీషనర్లు ఆర్ హనుమంతరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ రమాదేవి, అశోకా గ్రూప్స్ సిఈఓ డా. హరిక్రిష్ణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్ నవీన్, కళాశాల విద్యార్థులు, ఈగల్ టీం పోలీస్ అధికారులు, సిఐ ప్రసాద్, ఎస్ఐ సుజన్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీశక్తి పథకం మహిళలకు వరం..

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః**

కొలిమిగుండ్ల మండలం రామ్‌కో సిమెంట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన స్త్రీ శక్తి పథకం విజయోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి పాల్గొన్నారు. కొలిమిగుండ్ల బస్టాండ్ సెంటర్ నుండి ఇటిక్యాల గ్రామంలో రామ్‌కో సిమెంట్ కమ్యూనిటీ హాల్ వరకు స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఇటిక్యాల గ్రామంలో రామ్‌కో సిమెంట్ ఆధ్వర్యంలో సిఎస్‌ఆర్ నిధులు రూ.2.75 కోట్లతో నిర్మించిన నూతన కమ్యూనిటీ హాలును సైతం నేడు మంత్రి బి.సి లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు సూపర్ సిక్స్ అమలులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆగస్టు 15 నుండి ఆడపడుచులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆడపడుచులకు తన సొంత నిధులతో ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేశారు.

# అన్నదాత కంట్లో ఉల్లి మంట

**(మొదటి పేజి తరువాయి)**

2వేల రూపాయల నుండి 3వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ఉల్లిని సాగుచేసుకోవడం జరిగింది. పంట చేతికొచ్చిన సమయంలో ఒకపక్క వర్షం, మరోపక్క దారుణంగా పడిపోయిన ధరలతో అన్నదాతలు లబోదిబో మంటున్నారు. కోసిగి నుండి ప్రతిరోజు 20 నుండి 30లారీల వరకు చెన్నై మార్కెట్‌కు తరలిస్తూనే ఉన్నారు. అక్కడ మాత్రం 50కేజీలు 100రూ.లు, క్వింటం 200 రూ.లు లోపే ధర పలకడంతో రైతులు మార్కెట్ లోనే ఉల్లిగడ్డను వదిలేసి షాపు యజమానులతో బాకీ చేసుకొని తిరిగి గ్రామానికి చేరుకుంటున్నట్లు రైతులు వాపోతున్నారు. అలాగే శనివారం కోసిగి గ్రామానికి చెందిన జక్కనిగేని పెద్దీరన్న, చిన్న ఈరన్న, కేశవ్ అన్నదమ్ములు ఒక్కొక్కరు రెండు ఎకరాలకుపైగా ఉల్లిని సాగుచేసుకున్నారు. ఉల్లి పంట మంచి దిగుబడి వచ్చి మార్కెట్‌కు తరలించాలంటే ధరలేక పొలంలోనే వదిలేశారు. అయితే వానదేవుడు మాత్రం ప్రతిరోజు వర్షం కురవడంతో పొలంలోనే ఉల్లిగడ్డలు రైతు కళ్ళెదురుగే కుళ్ళిపోవడంతో కన్నీరు-మున్నీరు కారిస్తున్నారు. ఈ సంవత్సరం ఉల్లిరైతుల కంట్లో ఉల్లి మంటలను రేపుతూ భారీ నష్టాలను కలిగించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్వింటం 1200రూ.లు చొప్పున కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీచేసినా.. ఎక్కడా ప్రభుత్వం నుండి స్పందన లేదని రైతులు వాపోతున్నారు. రైతులకు అందుబాటులో ఉండేవిధంగా ఉల్లికేంద్రాలను ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిగ్‌బాస్ షోకు కర్నూలు అమ్మాయి

**కర్నూలు సాంస్కృతికం, మేజర్ న్యూస్ :** మాటీవీలో ప్రసారం అవుతున్న ప్రతిష్టాత్మక టెలివిజన్ షో బిగ్ బాస్ అగ్ని బాస్ కార్యక్రమానికి కర్నూలు కు చెందిన ప్రియాశెట్టి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమా నికి ఎంపికయిన జాబితాలోప్రియ ఎంపిక కాగా వేచి ఉన్న 13 మందిలో ఒకరుగా వున్నారు. ఆమెను నగరంలోని హొటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లోఉన్న తన కార్యాలయంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా బిగ్‌బాస్ షోలో చోటు కోసం వేచి చూస్తున్న ప్రియా శెట్టి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు పుష్పగుచ్చం అందజేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక టెలివిజన్ షో బిగ్ బాస్ లో నగరానికి చెందిన ప్రియా శెట్టి చోటు సాధించేలా ప్రతి ఒక్కరూ ఆమెకు ఓటు వేయాలని సూచించారు. కర్నూలు నగరానికి చెందిన ప్రియాశెట్టి ఇలాంటి ప్రతిష్టాత్మక టెలివిజన్ షోలో పాల్గొంటే కర్నూల్ ప్రాంతానికి మరింత పేరు వస్తుందని ఆయన వివరించారు. డాక్టర్ గా ఉన్నప్పటికీ ప్రియా శెట్టి బిగ్ బాస్ లాంటి ప్రతిష్టాత్మక షోలో పాల్గొనేందుకు ఆసక్తి చూపడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటివారిని ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బిగ్‌బాస్ షోలో పాల్గొనే వారి జాబితాలో ఉన్న ప్రియా శెట్టి మాట్లాడుతూ తనను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆశీర్వదించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. బిగ్ బాస్ షోలో పాల్గొనేందుకు వేలమంది ప్రయత్నం చేశారని, కానీ అందులో ఎంపిక చేసిన 13 మందిలో తాను చోటు సాధించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. తాను తుది జాబితాలో చోటు సాధించాలంటే తనకు ప్రతి ఒక్కరు ఓటు వేసి మద్దతుగా నిలవాలని ఆమె సూచించారు. ఇందుకోసం తనకు ఎలా ఓటు వేయాలో ఆమె ప్రజలకు వివరించారు.

# రంగస్థలానికి ఆదరణ పెరగాలి

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** తగ్గిపోతున్న రంగస్థలానికి ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని, నిర్విరామ ఏకపాత్రల పోటీలు ఏకధాటిగా 24 గంటలు నిర్వహించడం తెలుగు రంగస్థల చరిత్రలో టీజీవి కళాక్షేత్రం నిలిచిపోతుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పేర్కొన్నారు. శనివా రం ఉదయం 10గంటలకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కానున్న పోటీలను టీజీ వెంకటేష్‌తో పాటు బ్రహ్మరిషి బివీ రెడ్డి, మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కెవీఎన్ రాజశేఖర్, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారిలు ప్రారంభించారు. ముందుగా వారు జ్యోతి ప్రజ్వళన చేసి తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య స్వాగతం పలుకుతూ మూడురోజుల పాటు తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండో రోజు 24గంటల పాటు కళాక్షేత్రంలో మైక్‌లో పద్యాల రాగాలాపన పాత్రధారుల అభినయం ఉంటుందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మన సంస్కృతి, చరిత్రను ప్రతిభింబించే మహానీయుల వేషాధారణతో వేదికపై అభినయం చేయడం విశేషమన్నారు. టీజీవి కళాక్షేత్రం కళాకారులకు అండగా ఉంటుందన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. కళాకారుల నుద్దేశించి వెంకటాచారి మాట్లాడుతూ 24గంటల పాటు నిర్వహిస్తున్న ఏకపాత్రుల పోటీలు ఒక రికార్డులు అన్నారు. దీనిని నమోదు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొంటున్న కళాకారులకు



సత్కారం చేశారు.

# సమసిన వివాదం.. విరమించిన ధర్నా

**(మొదటి పేజి తరువాయి)**

వరకు 7 గంటలుగా ధర్నా జరుగుతూనే ఉంది. ఈ ధర్నాను ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చర్చిల వద్ద డప్పులు వాయించకూడదని రాజ్యాంగంలో ఎక్కడా లేదని నమాజ్ సమయంలో మసీదుల వద్ద డప్పులు వాయించకూడదనే సాంప్రదాయం ను హిందువులం గౌరవిస్తామని అన్నారు. నిమజ్జనం రోజు వదిలి వెళ్లిన గణేష్ విగ్రహా లను ఊరి పొలిమేర దాటించి నిమజ్జనం ఎవరు చేశారు. మా విగ్రహాలను దొంగలించి న దొంగలు ఎవరంటూ ప్రశ్నించారు. నియోజకవర్గం ప్రధమ పౌరుడు, వెలుగోడు ప్రధమ పౌరుడు ఈ సమస్యను పరిష్కరిం చకుండా మరింత జఠిలం ఎందుకు చేసినట్లు హిందువుల ఓట్లతో గెలిచిన వీరు హిందువుల సమస్యలను పరిష్కరించకుంటే వారిని ఎందుకు ఎన్నుకోవాలి అంటూ ప్రశ్నించారు. హిందువుల పండుగ అయిన గణేష్ నిమజ్జనాన్ని అడ్డుకునే హక్కు ఎవరికి లేదని అన్నారు. ఈ విషయంపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషి రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబుతో జరిపిన చర్చలు ఫలించాయి. శుక్రవారం నిమజ్జనం ఎక్కడ ఆగిందో అక్కడి నుంచి ఎలాంటి నిబంధనలు లేకుండా నిమజ్జనం చేసుకోవచ్చని పోలీసులు అనుమతులు ఇచ్చారు. హిందువులు సంతోషం వ్యక్తం చేస్తూ వెంటనే వినాయక విగ్రహం తీసుకుని నిమజ్జనంనకు తరలివెళ్లారు. భారీగా మహిళలు పాల్గొనడం విశేషం. విహెచ్‌పి నంద్యాల జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వర్ రెడ్డి, విహెచ్‌పి జిల్లా నాయకులు సాయి, చిలకలూరి శ్రీనివాసులు, బీజేపీ సుధాకర్, బీజేపీ జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, గణేష్ విగ్రహ కమిటి నాయకులు చర్చలు జరిపారు. ఈ ఉద్రిక్తత చోటు చేసుకున్న సమయంలో దాదాపు 150 నుంచి 200 మంది పోలీసులు ఉన్నట్లు సమాచారం.



**మీడియాతో మాట్లాడుతున్న డిఐజి**

# క్షేత్ర గుడి వద్ద లారీ బోల్తా..

**హాలహర్వి,మేజర్‌న్యూస్:**హాలహర్వి మండలం సరిహద్దు ప్రాంతమైన క్షేత్ర గుడి వద్ద గతుకుల రోడ్లల్లో వెళ్తున్న లారీ బోల్తా పడింది. బళ్లారి నుండి లోడుతో వస్తున్న లారీ క్షేత్ర గుడి వెనుక ఉన్న గుంతలమయం అయిన రోడ్డులో అదుపుతప్పి బోల్తా పడింది.గతంలో కూడా చాలా వాహనాలు అలా బోల్తాపడ్డాయని ఆర్అండ్‌బి అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల మరమ్మతుల కోసం నిధులు కేటాయించినాఇక్కడ మాత్రం గుంతల రోడ్లు అలాగే ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన మూడు కిలోమీటర్ల రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఇరు రాష్ట్రాల వాహనదారులు కోరుతున్నారు.



# విభాగాల మధ్య సమన్వయం అవసరం

**– మున్సిపల్ షాపులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు**
**– కమీషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో సమస్యల పరిష్కారానికి విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి అని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు. శనివారం ఆయన పెద్దమార్కెట్, వినాయక ఘాట్ వద్ద మున్సిపల్ దుకాణాలు, పరిసర ప్రాంతాలు, కింగ్ మార్కెట్ కమ్యూనిటీ హాల్, కిడ్స్ వరల్డ్ వద్ద డ్రైనేజీ కాలువ ఓవర్ ఫ్లో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులలో అవసరమైన మరమత్తు పనులను ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న షాపుల పరిస్థితిని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తరచూ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి ప్రజాసేవలో బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో వ్యవహరించాలని కమీషనర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్‌రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది అనిల్, సుహైల్, రాజు, మన్సూర్, స్వాతి పాల్గొన్నారు.



**సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న కమీషనర్ విశ్వనాథ్**

# అసెంబ్లీ ఇంఛార్జ్‌గా ఎస్‌వి మోహన్ రెడ్డి నియామకం పట్ల హర్షం


**మాట్లాడుతున్న వైసిపి నాయకులు**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్ రెడ్డిని ప్రకటించడం పట్ల వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసిపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్ శనివారం మాట్లాడుతూ కర్నూలు కొండారెడ్డి బురుజుపై వైసిపి జెండాను మరోసారి ఎగురవేసేందుకు తాము కృషి చేస్తామన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కర్నూలులో అన్ని వర్గాలను కలుపుకుని పార్టీ బలోపేతానికి కృషితో పాటు ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు. ఎస్‌వి మోహన్ రెడ్డి ఆద్వర్యలలో రానున్న కార్పొరేషన్ ఎన్నికలతో పాటు ఏడు నియోజకవర్గాల్లో పార్టీ విజయానికి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎస్ షరీఫ్, అక్కిమి హనుమంతరెడ్డి, పటేల్ హనుమంతు రెడ్డి, కిషన్, రాఘవేంద్ర నాయుడు, లాజర్, గోల్డ్ శీను, బుల్లెట్ అంజి, సలీం భాయ్, ఫిరోజ్, బబ్లూ, రవి, కంటూ, పరశురాం, యేసు, శివ, వస్తాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు,మెడికల్ ఆఫీసర్‌లతో సమీక్ష


మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగాల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించినట్లు సూపరింటెండెంట్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర విభాగాన్ని వైద్యం నిమిత్తం ఆశ్రయించిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ విభాగంలో నిత్యం పర్యవేక్షిస్తూ రోగులకు ఐవి క్యాబ్ ఇన్వెస్టిగేషన్ సంబంధించి నాణ్యమైన వైద్యం అందుతుందా లేదా అని ఆరా తీయాలన్నారు. క్యాజువాలిటీ విభాగం నుండి పంపకుండా తగు చర్యలు తీసుకోవాలని లేదని పంపిన వారిపై శాఖాపరమైన చర్యలుంటాయన్నారు. ఓపి ఐపి ఇంచార్జ్ క్లినికల్ మాడ్యూల్ కేసులు మెరుగు పెంచి అన్ని కేసులు ప్రభుత్వ హాస్పిటల్‌లో నమోదు అయ్యేటట్లు చూడాలన్నారు. క్యాజువాలిటీ విభాగానికి వచ్చే కేసులను సంబంధిత విభాగాలకు త్వరగా షిఫ్ట్ చేసే బాధ్యత డిఏపి, డిఏఎస్ క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లకు సిఎంఓ బాధ్యతలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. రాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తామని విధుల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఆసుపత్రి సిబ్బందిపై శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. క్యాజువాలిటీలో డ్యూటీ అసిస్టెంట్ డిఏపి ఫిజీషియన్ డిఏఎస్ సర్జన్ ఆర్థో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర విభాగాల్లో డ్యూటీ అసిస్టెంట్ లేకపోతే సమాచారం అందచేయాలని మెడికల్ ఆఫీసర్స్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీరాములు, ఇంచార్జ్ సిఎస్‌ఆర్‌ఎంఓ డా. వెంకటరమణ, డిప్యూటీ సిఎస్‌ఆర్‌ఎంఓ డా. పద్మజ, ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు డా. రామ్ శివ నాయక్, డా. సుబ్రమణ్యం, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లు, ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి



**మహానంది, మేజర్‌న్యూస్ :** యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తలు పాటించాలని శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డివిఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి యాప్, చట్టాలు 100,110,1930పై, రోడ్డు భద్రత నియమాలు, వన్ స్టాప్ సెంటర్, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించి వాటి వల్ల కలిగే అనర్థాలపై వివరించారు. శక్తి యాప్ ప్రతి ఆడపిల్ల చేతిలో ఉన్న మొబైల్‌లో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వాగులో ఇద్దరు గల్లంతు.. ఒకరు మృతి



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని చిన్నకొప్పెర్ల గ్రామంలో పీవోపీ పనుల కోసం వచ్చి ఇద్దరు వ్యక్తులు వాగులో గల్లంతు కాగా ఒకరు ఒడ్డుకు చేరుకోగా.. మరొకరు మృతి చెందిన సంఘటన జరిగింది. రేవనూరు ఎస్ఐ భూపాలుడు వివరాల మేరకు.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లవకుశ, షాకీబ్ అనే వ్యక్తులు పని కోసం చిన్న కొప్పెర్ల గ్రామానికి వెళ్తుండగా వల్లంపాడు వద్ద చిన్నవంచె వాగు దాటుతుండగా అందులో లవకుశ అనే వ్యక్తి చనిపోగా, షాకీబ్ అనే వ్యక్తి ఒడ్డుకు చేరుకున్నారని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఎట్టకేలకు మృతి చెందిన లవకుశ అనే వ్యక్తి శవాన్ని బయటకు తీయడం జరిగిందని, వెంటనే పోస్టుమార్టం నిమిత్తం కోవెలకుంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. బ్రతుకు తెరువు కోసం వచ్చి నంద్యాలలో కాపురం ఉంటూ పనులు చేసుకోవడానికి వెళ్తే లవకుశ అనే వ్యక్తి చనిపోవడంతో పనుల కోసం వచ్చిన కూలీలు కన్నీరు మున్నీరుగా విలపించారు.

# క్రీడా దుస్తులు పంపిణీ



**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు 2023 నుండి 2025 సంవత్సరంలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి నటువంటి పి. శ్రీనివాసరావు రూ.6వేలు క్రీడా దుస్తులను విద్యార్థినీ విద్యార్థులకు అందించడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు జి. చెన్న కేశ్వరి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జి. చెన్నకేశ్వరీ మాట్లా డుతూ క్రీడా దస్తులను విద్యార్థినీ విద్యార్థులకు అందించినందుకు పాఠశాల తరపున ఉపా ధ్యాయుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పు తున్నట్లు ఆమె తెలిపారు. పేద విద్యార్థులపై తనకున్న అభిమానం మరోసారి చాటుకున్నారని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని ఆమె కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. చెన్నకేశ్వరీ, ఉపాధ్యాయులు మల్లికార్జున, రమణయ్య, మౌలాలి, నరసింహ, నాగరాజు, చెన్నయ్య, రవి ప్రకాష్, దేవేంద్ర, సరస్వతి, సునంద, విశ్వనాథ రెడ్డి, చంద్రశేఖరయ్య, సుదర్శన్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజాసాబ్ గజరాజ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదానం



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం రామనాథ్‌రెడ్డినగర్ 36వ వార్డులో రాజాసాబ్ గజరాజ్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వైసీపీ నాయకుడు జయప్రకాష్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు, ఏపీయుడబ్ల్యుజే ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడు చల్లా మధులు అన్నారు. శనివారం నంద్యాల బ్లడ్ బ్యాంక్ మేనేజర్ అచ్చు పర్యవేక్షణలో యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా జయప్రకాష్‌రెడ్డి, మధులు హాజరై మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా రాజాసాబ్ గజరాజ్ యూత్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గర్భిణీలకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అవసరత ఉండటంతో యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యూనిస్, కాస వర్ధన్, కృష్ణ, మహేష్, రాజేష్, దేరంగుల చంద్రశేఖర్, సుమన్, గణేష్, బాలాజీ, మధులోహిత్, నల్లగట్ల వంశీ, పవన్‌కుమార్, నల్లగట్ల నరేంద్ర, భరత్, మనోజ్‌కుమార్, మహేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

**– సీడీపీవో తేజేశ్వరి**

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ సిబ్బంది తమ విధుల పట్ల శ్రద్ధ చూపాలని ఆళ్ళగడ్డ సీడీపీవో తేజేశ్వరి సూచించారు. స్థానిక 4వ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం క్లస్టర్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధి కోసం అనుబంధ పోషక ఆహారం, రోగ నిరోధకత పెంచడం, ఫ్రీ స్కూల్ విద్య చిన్నారులకు సక్రమంగా అందించడం, తదితర అంశాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సుగల చిన్నారుల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. సిబ్బంది వాడే యాప్‌లు, హాజరు, స్టాక్ నిల్వ, తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ సమావేశంలో సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు గురులక్ష్మి, కాశింబీ, ఫకూర్‌బీ, నారాయణమ్మ, ఉషా, మండలంలోని అన్ని కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.


**సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో**

# భిన్నత్వంలో ఏకత్వం

**– ఘనంగా అన్నదానం – కులాలకు అతీతంగా అన్నదానం**
**– చేయి చేయి కలిపారు –దేవుడి ప్రసాదాన్ని పంచారు**




**కోసిగి మేజర్ న్యూస్ :** భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వంగా పేరు రావడం జరిగింది. అలాగే కోసిగిలో శ్రీరామనగర్ కాలనీలో వెలసిన వినాయక విగ్రహ ప్రతిష్ట సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని బోయ, కాపు, వడ్డే, నేషే, చాకలి ఇలా అన్ని కులస్థులకు చెందిన యువతీ, యువకులు కలిసిమెలిసి చేయిచేయి కలిపి దేవుడి ప్రసాదంను అందరికి పంచడం జరిగింది. ఈ అన్నదానంకు అన్ని కులస్థులు చందా వసూలుచేసుకొని అన్నంను అన్నికులస్థులు కలిసి స్వయంగా వండి భక్తులకు వడ్డించి భిన్నత్వంలో ఏకత్వం ఇలా ఉంటుందని శ్రీరామనగర్ వినాయకు మండలి సభ్యులు చూపించారు. దాదాపుగా 18రకాల వంటలను వండి వేలాది భక్తులకు అన్నదానంను చేపట్టడంతో మండలంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. 18రకాలకుపైగా ఉన్న వంటలను రుచి చూడడానికి పెద్దసంఖ్యలో ప్రజలు చేరుకొని భోజనం చేయడం జరిగింది. అన్ని కులస్థులు కలిసి ఇలాంటి దేవుని కార్యక్రమం చేపట్టడంపై గ్రామస్తులు అభినందించారు.

సూర్య www.suryaa.com



# క్షమించవయ్యా గణనాథ

**- జీడీపీలో తేలుతూ ఒడ్డుకుచేరుతున్న గణనాథులు**

**- నీటిలోని చేపలకు, త్రాగునీటికి ఇబ్బంది అంటున్న పర్యటకప్రేమికులు**



**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గాజులదిన్నె ప్రాజెక్టులో శుక్రవారం నిమజ్జనం చేసిన గణనాధుల విగ్రహాలు నీటిలో తేలుతూ ఒడ్డుకు కొట్టుకొస్తున్నాయి. నిమజ్జనం చేసే భక్తులు విగ్రహాలను ప్రాజెక్టు లోపల నీటిలో వేయకుండా గట్టున ఉన్న మునిగి మునగని నీటిలో వేయడంతో విగ్రహాలు తేలుతూ ఒడ్డుకు వస్తున్నాయి. మండల వ్యాప్తంగా దాదాపు 250 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనను చూసిన వినాయక భక్తులు, ప్రజలు, 'మమ్ములను క్షమించు గణపయ్యా' అంటు మొక్కుతున్నారు. ఈ సంఘటనను చూసిన గణేశ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులు భక్తి శ్రద్దలతో పూజించి ఈలా నీటి గట్టు పై విగ్రహాలను వేయడం దారుణం అంటున్నారు. అలాగే పర్యటక ప్రేమికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్యాస్టర్ పారిస్ తో చేసిన విగ్రహాలను జీడీపీ లో వేయడంతో నీరు కాలుష్యం అవ్వడమే గాక అందులో ఉన్న చేపలు ఇతర జలచరాలు మృతి చెందే అవకాశం ఉందన్నారు. అలాగే తాగునీటి పథకాలకు కూడా ఇదే నీరు పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన వచ్చే ఏడాది మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని పర్యటక ప్రేమికులు కోరుతున్నారు.

## బొజ్జ గణపయ్య.. ఇక సెలవయ్య..

### గణపతి బప్పా మోరియా...

**గడివేముల ,మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ అంటే కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఘనంగా జరుపుకునే గొప్ప పండుగ. ఈనెల 27వ తేదీన వినాయక చవితి పండుగను మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. గడివేములలో 16 గణ నాథులకు శనివారం నాడు నిమజ్జనం పురస్కరించుకొని అర్చకులు గణపతి పూజ, కుంకుమార్చన నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మండపాల వద్ద భక్తుల ఆధ్వర్యంలో భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా గణపతి భోప్పా హెూరియా అంటూ నినాదాలు చేస్తూ మేళ తాళాలతో, టపాసులు కాలుస్తూ యువకులు



నృత్యాలు చేశారు. గణనాథునికి పలు కాలనీలలో ఊరేగిస్తూ పాత బస్టాండ్ మీదుగా భక్తి పాటలతో ఊరేగింపుగా గణపతయ్య మీకు సెలవయ్య అంటూ కుందునదికి వరకు వెళ్లి స్వామి వారికి నిమజ్జనం చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై నాగార్జున రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జాతీయ స్థాయి తైక్వాండో క్రీడాకారులకు సన్మానం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని టౌన్ మోడల్ పాఠశాల నందు తైక్వాండో విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అభినందన సభకు ముఖ్యఅతిథిగా కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం హరిద్వార్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో తృతీయ స్థానం సాధించిన బ్లాక్ బెల్ట్ టియం హరిప్రియను అలాగే వచ్చే నెల జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే బి కార్తీక్, టియం గాయత్రిలను



సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్పోర్ట్స్‌గా నిర్వహిస్తున్నారని ఆయన మన దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని విద్యార్థులందరు ఆ దిశగా కృషి చేసి జాతీయ స్థాయిలో రాణించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో ఇంచార్జ్ కార్యదర్శి సతీష్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**- కలెక్టర్ పి రంజిత్ బాషా**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరంలోని సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరు ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు. అలాగే జిల్లాలో



కలెక్టర్‌ను సన్మానించిన పాత్రికేయ గణేష్ ఉత్సవ సమితి

అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుగా సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్‌కి సన్మానం చేశారు. గణేష్‌ను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని వడ్డించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సమాచార, పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె జయమ్మ, పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మంజునాథ్ యాదవ్, రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి, అవినాష్ శెట్టి, గంగాధర్, ఇస్మాయిల్, ఆసిఫ్, రాఘవేంద్ర, మధు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకుగురైన పంట పొలాలు




ముంపుకుగురై కుళ్ళిన పత్తి పంటను చూపిస్తున్న రైతు శివ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి. బెళగల్ మండలంలో పంట పొలాలు ముంపుకుగురై రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణదొడ్డి గ్రామానికి చెరువు కొట్టాల నివాసుల పంటపొలాలు పూర్తిగా ముంపుకుగురై తీవ్రనష్టం వాట్టిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రెవెన్యూ సర్వే నంబర్ 215,162,690లలో తదితర రైతులు చెరువుకు అనుకోని పంటలు సాగు చేసుకుంటూ అక్కడే 20కు టుంబాలు నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం కోనసాగిస్తున్నామన్నారు.వారు నిత్యం చెరువుకట్టను ఆసరాగా చేసుకొని రాకపోకలు కొనసాగిస్తూన్నారు.అకాల వర్షాల కారణంగా చెరువు నిండి దిగివకు నీటివిడుదల లేక చెరువునీరు పక్కనే వున్నా చెరువుకొట్టాల రైతుల పంట పోలలోకి ఎక్కి పారడంతో దాదాపు 10ఎకరాల మేర ముంపుకు గురైంది. పత్తి,వరి, మొక్కజొన్న పొలాలు పూర్తిగా ముంపులో మునిగి రైతులకు తీవ్ర నష్టం మిగిలిస్తుందని ప్రభుత్వం ముంపుకు గురైన సదురు పొలాలను పరిశీలించి ఆదుకోవాలని రైతులు,శివ,చంటి,రాజు,దస్తగిరి పేర్కొన్నారు.



మోకాటిలోతు నీటిమునక లో వరిపంటను చూపిస్తున్న రైతు రాజు



నీటమునిగిన చంటెన్న మొక్కజొన్న పొలం

## కొత్తరామాపురంలో చికెన్‌గున్యా కేసు నమోదు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తరామాపురం గ్రామంలో చికెన్ గున్య కేసు నమోదైనట్లు డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొత్తరామాపురం గ్రామంలో చికెన్ గున్య కేసు నమోదు కావడంతో డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ కొత్తరామాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి అనుమానం ఉన్న వారి నుంచి రక్తనమూనాలను సేకరించడం జరిగిందన్నారు. ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి అస్వస్థగా ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అధిక వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగిందన్నారు. చికెన్ గున్య, మలేరియా, డెంగ్యూ వ్యాధులు సోకకుండా ముందుస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. జ్వరం లాంటివి వచ్చిన వారికి తగు చికిత్సలు చేశామన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగ ఉండాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తు వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అలాగే కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ దోమల భారి నుంచి కాపాడుకునేందుకు దోమతెరలు ప్రతి ఒక్కరు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కుదూస్ బాష, పాతిమా,ఎంపిహెచ్ భాస్కర్, కిరణ్మయి, చెన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి

**- వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి**

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆది పూజ్యుడు వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్‌వి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని బాలాజీ నగర్ సాయిబాబా టెంపుల్ వద్ద చావా యూత్ వారి గణనాథుడిని ఎస్‌వి



మోహన్‌రెడ్డి వైసిపి రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ విజయ మనోహరితో కలిసి దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ చట్టం పై అవగాహన

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్థి సూచనల మేరకు కర్నూలు కెవిఆర్ డిగ్రీ కళాశాలలో క్లస్టర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ కెవి వెంకటరెడ్డి ఆద్వర్యం




మట్లాడుతున్న జడ్జి శోభారాణి

లో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎస్‌సి, ఎస్‌టి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు సిబిఐ జిల్లా జడ్జి శోభారాణి హాజరయ్యారు. ఈ సందర్బంగా జడ్జి శోభారాణి మాట్లాడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లలు రక్షణ చట్టం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, పిసిఆర్ చట్టం, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ తదితర చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డా.జివి రంగారెడ్డి, కన్వీనర్ ఎస్‌సి, ఎస్‌టి సెల్ డా.ఎస్ శైలజ, తెలుగు లెక్చరర్ జయ సుశీల, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధికి కృషి చేస్తా

**– ఎమ్మెల్సీ బి.టి. నాయుడు**



**ఆదోని, మేజర్ న్యూస్ :** రెండో ముంబైగా పిలువబడే 150ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోనిలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ బి.టి. నాయుడు, మున్సిపల్ ఎక్స్‌ఆఫిషియో కో-అప్షన్ సభ్యుడు బి.టి. నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో జరిగిన సమావేశానికి ఎమ్మెల్సీ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ, ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంకు పూర్తిస్థాయి మరమ్మత్తుల కోసం రూ.70కోట్లు అవసరం ఉందని అధికారులు ప్రతిపాదనలు పంపడం జరిగిందని సెప్టెంబర్ రెండో వారంలో అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్ళి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలు పెట్టిన టీడ్కో ఇళ్ల కోసం క్యాబినెట్లో బడ్జెట్ కేటాయించడం జరిగిందని, త్వరలోనే లబ్దిదారులకు పూర్తిస్థాయిలో ఇళ్లను అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ప్రమాదంగా మారిన ఆదోని పాత ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి టీడీపీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి యుద్ధ ప్రాతిపదికన ఓల్డ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆదోని మెడికల్ కళాశాలపై సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం కౌన్సిలర్లు మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని దృష్టికి తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జిల్లాల ఏర్పాటుకు కసరత్తు చేస్తుందని, అందులోభాగంగా, ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించే అవకాశం ఉందని, జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. మాస్టర ప్లాన్ అమలు అయితే ఆదోనిలో శాశ్వతంగా ట్రాఫిక్ సమస్య తీరుతుందని, నిధుల కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులు జరగడంలో జాప్యం జరుగుతుందని సంబంధించిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో అభివృద్ధి పనులు జరగడం లేదని నా దృష్టికి రావడం జరిగిందని, కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కృషి చేసిన పట్టణంలో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఓటర్‌లిస్ట్‌లో తప్పులు ఉన్నాయని మున్సిపల్ కౌన్సిలర్లు దృష్టికి తీసుకొచ్చారని, ఓటర్ లిస్ట్ సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పార్టీలకతీతంగా నిబద్ధతతో ఓటర్ లిస్టును వార్డుల వారిగా తయారు చేసేందుకు సహాయసహకారాలు అందిస్తానన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఆదోనిని అభివృద్ధి పథంలో నడిపేందుకు పాటుపడి వారిధిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## డిఎస్‌సిలో ఉద్యోగాలు పొందిన యువకులకు సన్మానం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16, 347పోస్టులతో మెగా డిఎస్‌సి నిర్వహించింది. ఈ మెగా డిఎస్‌సిలో పాణ్యం నియోజకవర్గం నుండి ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి శనివారం ఆమె క్యాంపు కార్యాలయంలో శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్థన్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి, డిఎస్‌సి ఫలితాల్లో ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులు పాల్గొన్నారు.

## పాత్రికేయ గణపతిని దర్శించుకున్న జెసి డా. నవ్య



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార సేకరణతో పాటు అధ్యాత్మికంగా గణనాథుడిని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు, పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి మట్టి వినాయకులను ప్రాముఖ్యతను తెలియజేయ డం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది ఇలాగే ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకర్ల ఐక్యమత్యాన్ని చాటిచెప్పాలని, ఆ గణనాథుడి ఆశీస్సులు అందరికి కలగాలని కోరారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు జెసిని సన్మానించి గణనాథుడి జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు వై పుల్లంరాజు, అవినాష్ శెట్టి, మంజునాథ్, శ్రీనివాసులు, దిశా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనాథ్ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో గణేష్ నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి

**– ఎన్ఎండీ ఫిరోజ్**



**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో ఆదివారం జరిగే గణేష్ నిమజ్జనం కోసం సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు. నంద్యాల చిన్న చెరువు కట్ట వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లును ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన కేంద్ర సమితి నాయకులు, వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్ల గురించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసి ఐదు రోజులపాటు గణనాధుడికి విశేష పూజలు చేయడం జరిగిందన్నారు. గణేష్ నిమజ్జనం కోసం రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిమజ్జనం సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నంద్యాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా, అంగరంగ వైభవంగా నిమజ్జనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర మహోత్సవ సమితినాయకులు, వాలంటీర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

## పేదరికంలో మెరిసిన ఆణిముత్యాలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** పేదరికం ఎంత వెంటాడినా, పట్టువదలకుండా అన్ని కష్టాలను ఎదుర్కుంటూ పేదరికాన్ని జయించి డిఎస్సి ఫలితాలలో ఉత్తమమైన ఫలితాలు సాధించి, నేడు ప్రభుత్వ కొలువులు సాధించారు. మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి చెందిన వడ్డె రాజామనోజ్(85మార్కులు), బండి రవికుమార్(83), మీనిగా మంజుల(80), కటారి హైమావతి(73, ఈబ్ల్యుఎస్ కోటా), గోపాలనగరం గ్రామానికి చెందిన అంబటి అనూష(84)లు జలదుర్గం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే వారు విద్యాభ్యాసం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2025 డిఎస్సి ఫలితాలలో వీరందరూ ప్రభుత్వ కొలువులు సాధించడంతో గ్రామస్తులు, వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వీరు ఎటువంటి కోచింగ్ లేకుండానే ఇంటి వద్దనే ఉండి ఉద్యోగాన్ని సాధించడం వారి ప్రతిభకు నిదర్శనం. అనంతరం ప్యాపిలి మండల విద్యాశాఖ తరపున త్వరలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టనున్న వీరికి మండల విద్యాశాఖాధికారులు, కార్యాలయ సిబ్బంది వారిని అభినందించారు.

## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి


**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. శనివారం పదవీ విరమణ పొంది కర్నూలు పిసి ఆర్ ఎస్ఐ పి నిర్మల దేవి, ఏఆర్ ఎస్ఐ పిబి పురుషోత్తంలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో పనిచేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. పదవీ విరమణ పొందిన వారు మిగిలిన జీవితం తమ కుటుంబాలతో సంతోషంగా గడపాలని, వారికి ఏవైనా సమస్యలుంటే నేరుగా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఏఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ కేశవరెడ్డి, ఆర్ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## సమాచార శాఖలో ఆంజనేయులు సేవలు మరువలేనివి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్**



ఆంజనేయులు దంపతులను సన్మానిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** సమాచార శాఖలో 32 ఏళ్ళ సుదీర్ఘ కాలం పాటు పని చేసిన ఫోటో గ్రాఫర్ కె ఆంజనేయులు సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌లు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార శాఖలో ఆంజనేయులు ఎంతో బాధ్యతగా, నిబద్ధతతో విధులు నిర్వహించి, జిల్లాకు వచ్చే ప్రముఖులు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు విధిగా ఫోటో కవరేజ్ చేసి బాధ్యతగా విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు ఆంజనేయులు దంపతులకు పట్టువస్త్రాలు, నంది విగ్రహాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రాము నాయక్, సమాచార శాఖ డీఐపీఆర్‌వో, కలెక్టరేట్ పరిపాలనాధికారి, రెవెన్యూశాఖ, సమాచార శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిల్లేకల్ మార్కెట్ వేలం రూ. 89 లక్షల 40 వేలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బిల్లేకల్ గ్రామ దినసరి టమోటా కూరగాయల మార్కెట్ వేలం రూ.89లక్షల 40వేలు పలికింది. శనివారం మొత్తం ఐదుమంది కాంట్రాక్టర్లు వేలంలో పాల్గొనగా, చివరి పాటదారుడైన బాట తిక్కయ్యకు రూ.89లక్షల 40వేలకు వేలం పాట దక్కింది. గత ఏడాది కంటే ఈ సంవత్సరం రూ.26లక్షల 72వేలు ఆదాయం వచ్చినట్లు ఎంపిడిఓ గీతావాణి తెలిపారు. ఈ వేలం నగదులో 25శాతం గ్రామాభివృద్ధికి వేచిస్తున్నట్లు కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గంగాధర్, మాజీ ఎంపిపిలు కృష్ణయాదవ్, వెంకటేష్, సంజప్ప, మహేష్, వీరేష్, పెద్దయ్య, కార్యదర్శులు విజయరాజ్, సురేష్‌లు పాల్గొన్నారు.


బిల్లేకల్లులో వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

సూర్య www.suryaa.com
ఆదివారం | 31 ఆగస్టు 2025

## యూరియా ను బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు

**పాములపాడు,మేజర్‌న్యూస్ :**యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని తహసిల్దార్ సుభద్రమ్మ ఎరువుల దుకాణదారులను హెచ్చరించారు. శనివారం తహ సిల్దార్ సుభద్రమ్మ మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి మద్దూర్, మరియు కృష్ణానగర్ గ్రామలలోని శ్రీ సీతారామ ట్రేడర్స్,న్యూ శ్రీ లక్ష్మి వెంకట సాయి ట్రేడర్స్,ఉమా ఆగ్రో ఏజెన్సీ,మహాలక్ష్మి ట్రేడర్స్,శ్రీ జయసింహాద్రీ ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ముందుగా లైసెన్సులను,స్టాక్ రిపోట్లను, బిల్లులను పరిశీలించి గోడంలోని ఎరువుల నిలువలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత కారణంగా కొందరు డీలర్లు యూరియా ను దాచి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నట్లు సమాచారం అందిందని అలా ఎవరైనా యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్మితే లైసెన్స్ రద్దు చేసి ఖట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 రోజుల నుండి యూరియా కొరత ఉందని ప్రభుత్వం నుండి యూరియా అందిన వెంటనే డీలర్లకు పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం మద్దూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని తనిఖీ చేసి రికార్డులను స్టాకును పరిశీలించారు.వీరి వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.


పరిశీలిస్తున్న తహశిల్దార్ మరియు వ్యవసాయ అధికారి

## పొలం విషయంలో ఘర్షణ..వ్యక్తి మృతి

**కృష్ణగిరి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పుట్లూరు గ్రామంలో అన్నదమ్ముల మధ్య విభేదాలు చోటు చేసుకొని అన్నకు తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొలుకొనలేక మృతి చెందాడని పోలీసులు తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి..పుట్లూరు గ్రామానికి చెందిన ఉప్పరి మౌలాలితో పాటు ఆయన ఇరువురి కుమారులు ఒక వర్గంగా ,ఆయన సోదరునిభార్య గౌరమ్మతో పాటు ముగ్గురు కుమారులు మరో వర్గంగా ఏర్పడి వారి మధ్య ఆస్తుల విభేదాలు చోటు చేసుకున్నాయి.26 వ తేదిన వారి మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో చెలరేగి ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని తీవ్రగాయాల పాలైయ్యారు.ఈ ఘర్షణలో తీవ్రగాయాలపాలైన ఉప్పరి మౌలాలి(58) శనివారం ఉదయం 10 గంటలకు మరణించాడని కృష్ణగిరి ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు.ఇరువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి సిఐ మధుసూధన్‌రావు తెలిపారు.

## ఆళ్లగడ్డ టౌన్ ఎస్సైగా శ్రీనివాస గౌడ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఈ. శ్రీనివాస గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుండి పదోన్నతి పొంది నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్సై గా రిపోర్ట్ చేసిన ఆయన జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ టౌన్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.


టౌన్ ఎస్సై శ్రీనివాస గౌడ్

## టీడీపీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో అన్నదానం



**డోన్,మేజర్‌న్యూస్ :** డోన్ పట్టణంలోని నాలుగవ వార్డ్ టీడీపీ కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి,బద్దల కోదండ రాముడు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కాలనీ లో వినాయక చవితి ఉత్సవాలు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం దాదాపు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . అంతేకాకుండా ఉత్సవాలు జరుగుతున్న ఐదు రోజులపాటు సాయంత్రం అల్పాహారం కూడా వారు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో బద్దల హరిదీప్ యాదవ్ ,బద్దల సందీప్ యాదవ్ ,రాంప్రసాద్, బ్రహ్మం, కాలనీవాసులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం గుండ్రేవుల గ్రామంలో శనివారం విషాదచాయాలు అలుముకున్నాయి. మండల పరిధిలోని గుండ్రేవుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జి.కృష్ణయ్య (68)శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన 2009-2014 కాలంలో గుండ్రవుల సర్పంచ్ గా సేవలందించారు. ఉత్తమ సేవలకుగాను అప్పటి ప్రభుత్వ జిల్లా అధికారుల ద్వారా సన్మానం అందుకున్నారు. ఈయనకు భార్య వెంకటరమణమ్మ, కొడుకు రవి,కూతురు నక్లచి వున్నారు.కృష్ణయ్య మృతితో గ్రామంతో పాటు కుటుంబంలో విషాదచాయాలు అలుముకున్నాయి.


జి. కృష్ణయ్య (68)

## పదవీ విరమణ పొందిన జయప్రసాద్‌కు ఘనంగా సన్మానం

**ప్రభుత్వ ఉద్యోగులకు పదివి విరమణలు బదిలీలు సర్వసాధారణం.. ఎంఈఓ**

**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణలో బదిలీలు సర్వసాధారణమని మండల విద్యాధికారి రామ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.శనివారము మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఆవరణంలో జూనియర్ అసిస్టెంట్గా పదవి విరమణ పొందిన జయప్రసాదను ఉపాధ్యాయ బృందం, తోటి స్నేహితులు ఘనంగా సన్మానించారు.జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో ఎంఈఓ రామ వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణలో కొత్తవి కావన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అక్కడ పని చేసేంత కాలము ప్రజల మన్ననలు పొందాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ గా పదవి విరమణ పొందిన జయప్రసాద్ ఇక్కడే చాలాకాలం పనిచేసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆగస్టిన్, ప్రధానోపాధ్యాయులు చందు నాయక్,సుధాకర్ గౌడ్, శ్రీనివాసులు, భాషా, ఉపాధ్యాయ బృందం వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.అదే విధంగా శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి జయప్రసాదను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సర్పంచు రవి ప్రసాద్ పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాల బస్సులు తనిఖీ

**డ్రైవర్లకు సూచనలు ఇస్తున్న ఆర్టీవో**

**నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే చర్యలు తప్పవు**

**ఆర్టీవో ఏ.సత్యనారాయణ రెడ్డి**


బస్సు తనిఖీ చేస్తున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ ప్రవేట్ పాఠశాలకు చెందిన బస్సులను ఆత్మకూరు ఆర్టీవో సత్యనారాయణ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆయా బస్సులకు చెందిన ఆర్సి కార్డులు ఇన్సూరెన్స్ డ్రైవర్ లైసెన్స్, పొల్యూషన్ తదితర పత్రాలను పరిశీలన చేసి, బస్సులకు సైడ్ మిర్రర్లు ఇండికేటర్స్ హెడ్ లైట్స్ ఎమర్జెన్సీ డోర్లను తనిఖీ చేసి బస్సు డ్రైవర్లకు మరియు డ్రైవర్ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు డ్రైవర్స్ సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తేచట్టపరమైన చర్యలు తప్పవని ఆర్టీవో ఏ.సత్యనారాయణ రెడ్డి హెచ్చరించారు పాఠశాల డ్రైవర్లు విద్యార్థుల భవిష్యత్తు పట్ల నిత్యం అప్రమత్తంగాఉండాలని ఆర్టిఓ సూచించారు.స్కూల్ బస్సులపై ప్రత్యేక చర్యలు చేపడతానని పాత్రికేయులతో ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ చెన్నకేశవ స్కూల్ ప్రిన్సిపల్ బి శివ కిరణ్ యాదవ్ వున్నారు.

## వెక్టరైజేషన్ పనుల పై ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష

**పాములపాడు,మేజర్‌న్యూస్ :** స్వామిత్వ కార్యక్రమం కింద ఎంపికైన గ్రామ పంచాయతీలలో వెక్టరైజేషన్ పనులను( సర్వే/మ్యాపింగ్‌లో గ్రామపంచాయతీసరిహద్దులు, రోడ్లు, ఇళ్ళు మొదలైన భౌగోళిక వివరాలను డిజిటల్ మ్యాప్ రూపంలోకి మార్చే ప్రక్రియ) తక్షణం పూర్తి చేయుటకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం సమీక్షసమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెలిమిళ్ళ గ్రామ పంచాయతీ నందు పెండింగ్‌లో ఉన్న పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేయవలసిందిగా స్పష్టమైన సూచనలు చేశారు. సంబంధిత సిబ్బంది అందరూ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి పూర్తి సహకారం అందించవలసిందిగా సూచించారు.



ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీవో

## ఎంబిబిఎస్ సీట్లను సాధించిన విద్యార్థినీలకు సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న చంద్రశేఖర్ నాగభూషణం

**గూడూరు మేజర్ న్యూస్ :** గూడూరు పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు ఎంబిబిఎస్ సీట్లను సాధించడంతో కుర్ని సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని కుల పెద్దలు నిర్వహించారు. గూడూరు పట్టణంలోని కుర్ని కులానికి చెందిన వెంకటేష్ కుమార్తె శ్రీధన్య, ఎం.తిమ్మప్ప కుమార్తె ఊర్మిళ పోటీ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.శ్రీధన్య 592 మార్కులు సాధించి మంగళగిరిలోని ఎయిమ్స్ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించగా ఊర్మిల 488 మార్కులు సాధించి అనంతపురం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లను సాధించారు. విద్యార్థినిల ప్రతిభను ప్రశంసిస్తూ గూడూరు కుర్ని యువసేన సభ్యులు ఇద్దరు విద్యార్థునిలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుర్ని సంఘం పెద్దలు మెడికల్ షాప్ నాగభూషణం, చంద్రశేఖర్, నరసింహులు, సురేంద్రనాథ్, శ్రీను, వెంకటేష్, ఈశ్వరప్ప పాల్గొన్నారు.


## రైతులకు ఎరువుల కొరత తీర్చండి

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** రైతులకు ప్రాథమిక అవసరమైన ఎరువులను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి విమర్శించారు. ఇంజేడు గ్రామంలోని వైకాపా మండల ఉపాధ్యక్షులు గజ్జల కృష్ణారెడ్డి ఇంట్లో రైతు సమస్యలపై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమయ్యే సరికి ఆర్‌బీకేల ద్వారా రైతులకు ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు సిద్ధంగా ఉంచి పంపిణీ చేసేవారమని అన్నారు. అయితే నేటి ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. యూరియా లభించక నియోజకవర్గంలోని చాలా ప్రాంతాలలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్‌లో కొనే శక్తిలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, విజయా డెయిరీ డైరెక్టర్ విశ్వనాథ్‌రెడ్డి, ఆళ్ళగడ్డ మార్కెట్ యార్డు కమిటీ మాజీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, శివానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుడికి ప్రత్యేక పూజలు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రి లోని రామాలయం వీధిలో వెలసిన గణనాథుడికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసేవాదళ్‌కార్యదర్శి చుండూరు వెంకటరమణ దంపతులు శనివారం నాలుగవ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు కైపా నరసింహ శాస్త్రిచే వినాయకుడికి గణపతిహోమం,ప్రత్యేక పూజలను చేశారు. రైతులకు సకాలంలో వర్షాలు పడి అభివృద్ధి చెందాలని ఆయన పూజలు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్ వెంకట రామ సుబ్బారెడ్డి గణేష్ నిమజ్జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు తీవ్ర రక్తగాయాలు**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**

మండల పరిధిలోని సూదేపల్లె బస్సు స్టేజి సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు శనివారం తీవ్రంగా గాయపడ్డారు. బొమ్మిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన నాగశేషులు, జయమ్మ దంపతులు ఆటోలో డోన్‌కు వెళ్తున్నారు. వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఇరువురికి గాయాలు కాగా వీరిని మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హైవే రోడ్డు పై పనిచేయని సైన్ బోర్డులు

**- ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి - పనిచేయని పి పి జెడ్ కెమెరా**

**- ఆందోళనలో ప్రయాణికులు- వాహనదారులు**



**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :**రోడ్లపై ప్రమాదాలు తగ్గించేందుకు ఇరుకుగా ఉన్న రోడ్లకు విస్తరణ చేపట్టి సుధీర ప్రయాణం తక్కువ కాలంలో చేరే విధంగా ఇతర దేశాలకు పోటీలుగా మన దేశంలో రోడ్లను నిర్మించడం జరిగింది.స్వాతంత్రంరాకముందు మట్టి రోడ్లుగా, సింగల్ రోడ్డు గా ఉండేవి స్వాతంత్రం అనంతరం నియోజకవర్గాలను కలిపే విధంగా సింగల్ తారు రోడ్లను వేయడం జరిగింది.మరికొద్దిసంవత్సరాలకు జాతీయ రహదారి కేంద్రం విధులతో రెండు లైన్ల రోడ్లను కర్నూల్ నుంచి కడప మీదుగా విస్తరింపజేసి 18వ జాతీయ రహదారిగా ఏర్పాటు చేయడం జరిగింది. 2014 సంవత్సరం కర్నూల్ నుంచి కడప వరకు దాదాపు 200 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ కార్యక్రమం చేపట్టి 41 వ జాతీయ రహదారిగా గుర్తించడం జరిగింది. ఈ రోడ్డును సువిశాలంగా అందంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓ సంస్థకు ప్రైవేటీకరణ చేసి ఆ సంస్థ ద్వారా రోడ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ నిర్మాణంలో భాగంగా కడప నుండి కర్నూలు వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్లను తగు చూచనలు బోర్డులు ఏర్పాటుచేసి ప్రతి ప్రమాద హెచ్చరిక బోర్లను ఆసమస్య ఏర్పాటుచేయాలి.ప్రమాదాలుజరిగే ప్రాంతాలను గుర్తించి సైన్ బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు, రోడ్ల వెంబడి ఎటువంటి దొంగతనాలు జరగకుండా పి పి జెడ్ కెమెరాలు, షార్ట్ లైట్ కెమెరాలు, ఫోన్లో డబ్బాలను ఏర్పాటు చేయవలసి ఉంది. సైన్ బోర్డులు పి పి జెడ్ కెమెరాలు ప్రతి 10 కిలోమీటర్లు చొప్పున ఏర్పాటు చేసినప్పటికిని అవి పని చేయకపోవడం వల్ల ప్రమాదాలు నిత్యము జరుగుతున్నాయి. ఈ సైన్ బోర్డులు ఆళ్లగడ్డ చాగలమర్రి మార్గమధ్యంలో పెద్ద బోధనం సమీపంలోని వక్కిలేరు వంతెన వాగు వద్ద సైన్ బోర్డు పి పి జెడ్ కెమెరా జాతీయ రహదారి అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ సైన్ బోర్డు నిత్యము మనమత్తులతో పనిచేయకుండా ఉంది.పిపిజెడ్ కెమెరా కూడాపని చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు ఈ కెమెరా వల్ల చాలా ఉపయోగ ఉన్నా యని గతంలో దొంగతనాలకుపాల్పడిన వ్యక్తుల వివరాలను కెమెరా ఆధారంగా నిర్ధారించడం జరిగిందని,చొరి గురైన చొమ్మును కూడా స్థానిక పోలీసులు రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఈ కెమెరా ప్రమాద సూచికలు పనిచేయకపోవడంతో ప్రజలు చాలా ఆందోళన గురవుతున్నారని, మరమ్మతులు చేపట్టి చేసే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# కాంట్రాక్టర్ కొడుకు డాక్టర్ అయ్యాడు..

**పేదింట్లో మెరిసిన విద్యా కుసుమం..**

**ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన ముక్కెల్ల వంశీ**

**పలువురు హర్షం**



**తుగ్గలి ,మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని ముక్కెళ్ల గ్రామంలో పెదింటి విద్యార్థి ఎంబిబిఎస్ సీట్ సాధించాడు. ముక్కెల్ల గ్రామానికి చెందిన వెంకటేష్ చిన్నచిన్న కాంట్రాక్ట్ పనిచేస్తూ కొడుక్కిని ఎంబిబిఎస్ స్థాయికి తీసుకురావడం జరిగింది. ముక్కెళ్ల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ కుమారుడు వంశీ గతంలో నిర్వహించిన నిట్ ఫలితాల్లో 454 మార్కులు సాధించి, బీసీఏలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. తండ్రి నిత్యము కష్టపడుతూ కొడుకు వంశీని ఎలాగైనా డాక్టర్ చేయాలన్న తపనతో బాగా చదివించాడు. దీంతో ఎంబిబిఎస్ సీటు నంద్యాల జిల్లా శాంతి రామ్ మెడికల్ కాలేజీలో సీటు పొందాడు. వంశీకి సీటు వచ్చిందన్న ఆనందంతో గ్రామస్తులు వంశీని ఘనంగా సన్మానించారు. దీంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చునని అభిప్రాయాన్ని విద్యార్థి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్‌టి చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**బనగానపల్లె, మేజర్ న్యూస్ :** సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషణలు దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ అన్నారు.ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ఎస్. ప్రతిమ శనివారం బనగానపల్లె గ్రామం ఎస్ సి కాలనీ తెలుగు పేట నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ



మాట్లాడుతున్న సిఐ. ప్రవీణ్ కుమార్

లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, పి.సి.ఆర్‌చట్టం,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం, పై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమాని తెలిపారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై ప్రోత్సాహకులు పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్యవివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషణలు దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ న్యాయవాదులు తులసిశ్వరమ్మ, ఆజామ్ హుస్సేన్, అల్లావుద్దీన్, ముజహిర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని,మేజర్‌న్యూస్ :**వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, సోహేల్ వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆదోనికి వచ్చి ఆరు దుకాణాలు, రెండు ఇళ్లను తనిఖీ చేసి డాక్యూమెంట్లు సీఈఓ వద్దకు పంపడం జరిగింది. 2017నుండి ఇప్పటి వరకు సూసరింటిండెంట్ జాని, క్లర్క్ రహంతుల్లాలు ఫైల్‌ను సీఈఓ, చైర్మన్ వద్ద సంతకాలను చేయించాలి, కానీ అధికారులు సంతకాలు పెట్టడం లేదు. ఈ విషయంపై అధికారులు విజిలెన్స్ విచారణ చేపట్టాలన్నారు. అధికారులను సస్పెండ్ చేయాలని సీఎం వద్దకు తీసుకెళ్ళినా ఏలాంటి స్పందన లేదన్నారు. అనంతరం ఆయన సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మజ్జీద్ కమిటీ సభ్యులు మహబూబ్ బాష, అన్వర్ సాబ్, ఖాజాలు ఉన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణపయ్యలు

**వెల్దుర్తి,వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః**

మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో 50 విగ్రహాలకు పైగా శనివారం నిమజ్జనం సందర్భంగా గంగమ్మ ఒడికి చేరాయి. ఆయా విగ్రహాల కమిటీ నిర్వహకులు వారి వారి విగ్రహాల దగ్గర పూజ కార్యక్రమం ఏర్పాటు చేసిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం గణనాథులు పలు వార్డులలో నుంచి పురవీధుల గుండా విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళారు. ఆయా వార్డులలోని విగ్రహాల ముందు యువతి యువకులు, చిన్నారులు, పెద్దలు, వృద్దులు అనే తారతమ్యం లేకుండా డిజెల ముందు నృత్యాలు, చిందులు వేసుకుంటూ గణపయ్యలను లద్దగిరి రోడ్డులోని హంద్రీనీవా కాలువలో గంగమ్మ ఒడికి చేర్చారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు, ఎస్సై అశోక్, ట్రైనింగ్ ఎస్సై విద్యాశ్రీలతో పాటు అదనపు పోలీసుల బలగాలతో కఠిన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో స్పెషల్ బ్రాంచ్, ఇంటలీజెన్స్ వర్గాలు తమతమ వంతు విధులు నిర్వహించారు. పట్టణంలో విద్యుత్ సరఫర తొలగించి గణపయ్యల శోభాయాత్ర సాఫీగా సాగించారు. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో హంద్రీనీవా కలువ దగ్గర నిమజ్జనం ప్రాంతంలో జనరేటర్ సహాయంతో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేశారు.



వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్తున్న యువకులు

# లాటరీ ద్వారా బార్ల లైసెన్సుదారుల ఎంపిక




**నంద్యాలటౌన్,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బార్ అండ్ రెస్టారెంట్ పాలసీ 2025–28లో భాగంగా లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతుల మీదుగా లైసెన్సు కేటాయింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.హనుమంత రావు పర్యవేక్షణలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ ఆధ్వర్యంలో జరిగగింది. జిల్లాలో మొత్తం 19 బార్లు జనరల్ క్యాటగిరి, రెండు బార్లు గీత కులాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో ఒక్కొక్క బార్ కు నాలుగు అంతకంటే ఎక్కువ దరఖాస్తులు దాఖలయిన వాటికి లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వ నిబంధన మేరకు మొత్తం 17 బార్లు జనరల్ క్యాటగిరి, ఒక బారు గీత కులాలకు చెందిన వాటికి మాత్రమే లాటరీ ద్వారా జేసీ లైసెన్సుదారులను ఎంపిక చేశారు. లాటరీ ద్వారా ఎంపికయిన బార్ లైసెన్సుదారులు సంవత్సరం లైసెన్సు ఫీజులో ఆరవ వంతు లైసెన్సు ఫీజు రూపంలో చెల్లించాలని, అలా చెల్లించలేకున్నా, బార్ నడుపుకోవడానికి ఎంపికయిన దరఖాస్తుదారుడు సుముఖత చూపకున్న రిజర్వు–1, రిజర్వు–2, అని రిజర్వులో ఇద్దరు వ్యక్తులు ఉండేలా లాటరీ ద్వారా వారికి కూడా ఎంపిక చేసినట్లు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ తెలిపారు.

## బిజెపిలో చేరిన టిడిపి సీనియర్ నాయకుడు గజేంద్ర గోపాల్



రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యేతో కడియాల గజేంద్ర గోపాల్

**గూడూరు మేజర్ న్యూస్ :** విజయవాడలోని నోవాటెల్ హొటల్ సమీపంలో జరిగిన సంచార జాతుల బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కర్నూలు జిల్లా పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెళ్ల మురళీకృష్ణ,, ఓబిసి మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మురళి నాయుడు, ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ ఉల్చాల లక్ష్మణ్ నాయుడు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో గూడూరు టిడిపి సీనియర్ నాయకుడు గజేంద్ర గోపాల్ చేరారు. గూడూరు నగర పంచాయతీ తెలుగుదేశం పార్టీ మాజీ కన్వీనర్ కడియాల గజేంద్ర గోపాల్ నాయుడు, కడియాల శరత్ కుమార్, భూత్ ఇన్చార్జ్లు సింగన గేరి శ్రీనివాసులు, కె దివ్యరాణి గురుదువన్న యాదవ్ తదితరులు పార్టీలో చేరారు.

## అహోబిలంలో ఇళ్లలోకి ప్రవేశించిన డ్రైనేజీ నీరు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని దిగువ అహోబిలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీనితో దొర కొట్టాల రోడ్డులోని డ్రైనేజీ కాలువలు వర్షపు నీటితో నిండి పొంగి పొర్లడంతో ఆల్వార్ కోనేరు, తగ్గు బజారులోని రోడ్లు డ్రైనేజీ నీటితో నిండిపోయి మురికి నీరు ఇళ్లలోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంచాయతీ సిబ్బంది డ్రైనేజీ కాల్వలు సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు ఇళ్లలోకి వస్తున్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.



## టూరిజం శాఖ మంత్రి దుర్గేష్ ను కలిసిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు



మంత్రి దుర్గేష్ కు పూలబోకే అందజేస్తున్న మల్లయ్య

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం,పర్యాటక ,సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను ఆళ్ళగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, సతీమణి మైలేరి సురేఖ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆళ్ళగడ్డ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గాతనసతీమణిమైలేరి సురేఖను నియమించినందుకు మంత్రికి కృతజ్ఞతలుతెలిపిపుష్పగుచ్ఛంఅందజేశారు.ఏఎంసిప్రమాణస్వీకారానికిరావాలని ఆహ్వానించారు.

## దశమి మహొత్సవానికి ఎమ్మెల్యే బివికి ఆహ్వానం

**ఆహ్వానించిన టీడీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ దంపతులు**

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :**

మండల కేంద్రమైన గోనెగండ్లలో సెప్టెంబరు నెలలో 12వతేది నుంచి 16 తేది వరకు జరుగుతున్న శ్రీ చింతలాముని,నల్లారెడ్డి,స్వామివారి దశమి మహొత్సవంకు రావాలంటు గ్రామ సర్పంచ్ దంపతులు, హైమావతి, చంద్రశేఖర్, మండల టీడీపీ కన్వీనర్ తిరుపతయ్యానాయుడు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు మహాల్ రహంతుల్లా, మాజీ సర్పంచ్ రంగముని మొదటి ఆహ్వాన ప్రతంను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, వ్యాపారవేత్త భాస్కర్ల చంద్రశేఖరకు అందజేసి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ ప్రజల తరుపున గ్రామ సర్పంచ్ హైమావతి, టీడీపీ తరుపున నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వెంకటేశ్వర్లు, డ్రామ కౌలుట్లయ్య నాయుడు, గౌండరహంతుల్లా, ఎన్వీబాబునాయుడు, మేకల మునెప్ప, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



ఆహ్వానిస్తున్న టీడీపీ నాయకులు, గ్రామ సర్పంచ్

# బూత్‌లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరగా పూర్తి చేయండి



మాట్లాడుతున్న కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను తక్షణమే నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన ఆయన త్వరలో కేంద్ర ఎన్నికల కమీషన్ ఆద్వర్యంలో ప్రత్యేక విస్తృత ఓటర్ జాబితా పునర్విమర్శ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జరుగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్ల నియామకం, శిక్షణ పూర్తి చేసినట్లు వివరించిన కలెక్టర్ , రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి వారికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే 1200మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 237పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించామని చెప్పారు. ఇప్పటికే ఉన్న 2,203పోలింగ్ కేంద్రాలకు వీటిని కలిపితే మొత్తం సంఖ్య 2,440అవుతుందని వెల్లడించారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, స్థాన మార్పులు, నామకరణ మార్పులు వంటి అంశాలపై ఏవైనా సూచనలు ఉంటే నేరుగా సంబంధిత ఈఆర్ఓ లేదా జిల్లా ఎన్నికల అధికారికి అందచేయాలని కలెక్టర్ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ అరుణ్‌కుమార్, తెదేపా నుండి ఎల్‌వి ప్రసాద్, కాంగ్రెస్ తరుపున బజారన్న, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ముఖద్వారం నందికొట్కూరు

- రైతుల త్యాగ ఫలితమే సీమకు నీళ్లు
-హంద్రీనీవా నుండి కుప్పంకు కృష్ణా జలాలు
- మల్యాలలో కృష్ణమ్మకు ఎమ్మెల్యే జలహారతి
- సాంప్రదాయ పద్ధతిలో చీర,పసుపు ,కుంకుమ సమర్పణ
- మల్యాల నుంచి 738 కిలోమీటర్లు కృష్ణమ్మ పరుగులు



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సాగు త్రాగునీరు అందిస్తున్నామంటే రాయలసీమ ముఖ ద్వారం అయినా నందికొట్కూరు నియోజవర్గ రైతుల త్యాగాల ఫలి తమే సీమకు నీళ్లు అందుతున్నాయని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు.శనివారం మండల పరిధిలోని మల్యాల హంద్రీనీవా పంప్ హౌస్ దగ్గర జల హారతి కార్యక్రమంలో నంది కొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు ముందుగా సంప్ర దాయ పద్ధతిలో కృష్ణమ్మకు ఎమ్మెల్యే జల హారతి ఇచ్చారు. వేద మంత్రోత్సవాల మధ్య కృష్ణమ్మ సారే, చీర పసుపు ,కుంకుమ సమ ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీకి ప్రభుత్వంలో నేను రాయలసీమ బిడ్డనని చెప్పుకున్న జగన్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువకు ఐదు సంవత్సరాలలో కేవలం రెండువేల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టును ఆదుకున్న దాఖలాలు లేవన్నారు . కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే హెచ్ ఎన్ ఎన్ ఎస్ కాల్వకు 3800 కోట్లతో ఆధునికరణ పనులు పేజ్ 1 ,పేజీ2 పనులు పూర్తి చేసి దాదాపు కుప్పంలోని చివరి ఆయకట్టు వరకు కృష్ణా జలాలను తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు .రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాలనాటి కల సాకారమైందన్నారు. హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా కుప్పం బ్రాంచి కాలువకు కృష్ణానదీ జలాలు కుప్పం నియోజకవర్గంలోకి అడుగు పెట్టాయన్నారు. నలుగురు ముఖ్యమంత్రుల వల్ల కాని పనిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తి చేశారన్నారు. 1987 లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్ట్ కు శ్రీకారం చుడితే నేడు సీఎం చంద్రబాబు సారథ్యంలో పూర్తయిందన్నారు. అపర భగీరథుడిలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 14 నెలల కాలంలోనే హంద్రీనీవా కాలువలను ఆదునికీకరించి 730 కి. మీ. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కృష్ణా జలాలను పారించి, రైతాంగానికి సాగునీరు అందించి భరోసా కల్పించార న్నారు.2014-19 మధ్య కాలంలో హంద్రీ నీవా ప్రాజెక్టుకు చంద్రబాబు గారి ప్రభుత్వం రూ.4,182 కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు పూర్తి చేసిందన్నారు. 2023 జనవరిలో నిర్వహి ంచిన యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ కుప్పం ప్రజలకు హామీ ఇచ్చి నేడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు.సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా పనులు పూర్తి చేసి రాయలసీమ చరిత్రలో నిలిచిపోయే నాయకుడిలా చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. జూలై 17న మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద నుంచి హంద్రీనీవాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నీటిని విడుదల చేశారని. సరిగ్గా 40 రోజుల్లో కుప్పంకు సాగునీరు అందించి అక్కడ పమరసముద్రం వద్ద జల హారతి ఇచ్చారని తెలిపారు. అనంతరం వివిధ ప్రభుత్వం శాఖల అధికారులు మరియు హంద్రీనీవా అధికారులతో పాటు టిడిపి నాయకులు మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎన్ ఎస్ ఎస్ డి.ఈ.ఈ చిన్నయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , పగిడ్యాల ,మిడ్తూర్ టిడిపి మండల కన్వీనర్లు పలుచాని మహేశ్వరరెడ్డి , కాతా రమేష్ రెడ్డి, బ్రాహ్మణ కొట్టుకూరు సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమ్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెలుం గుహలను అకస్మీక తనిఖీ చేసిన మంత్రి బి.సి



పర్యాటకులతో మాట్లాడుతున్న మంత్రి బి.సి

**కొలిమిగుండ్ల వేజర్,న్యూస్:** నేడు కొలిమిగుండ్లలో ప్రపంచ ప్రక్యాత పర్యాటక ప్రాంతమైన బెలుం గుహలను రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అకస్మిక తనిఖీ నిర్వహించారు. బెలుం గుహలు పరిసర ప్రాంతాలు అపరిశుభ్రం గా అస్తవ్యస్తంగా ఉండడంపై అధికారులపై మండిపడ్డారు. స్థానికంగా బెలుం గుహల సందర్శనకు వచ్చే వారికి కనీస మౌలిక వసతుల కల్పనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యాటక ప్రాంతమైన బెలుం గుహలకు దేశవ్యాప్తంగా ప్రజలు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద ఎత్తుర తరలి వస్తున్న క్రమంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాల్సిన అవసరం ఉందని అధికారులకు మంత్రి దేశించారు. ఈ సందర్భంగా బెలుం గుహల సందర్శనకు వచ్చిన పర్యాటకులను పలకరించి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.

# ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ మజీద్‌కు సన్మానం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ మజీద్‌కు సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ గవర్న్ మౌలానా అబ్దుల్ మజీద్‌కు నంద్యాల కార్యాలయంలో ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు గౌస్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఓటు చోరీ అంశాన్ని చర్చకు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. గౌస్, ఉస్మాన్ బాషాలు మాట్లాడుతూ మజీద్ చాగలమర్రిలో మదరసా నిర్వహిస్తూ ప్రజా సేవ చేయడం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

# వినాయకుడికి కోట్ల రాఘవేంద్రారెడ్డి ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల రాఘవేంద్రారెడ్డి, టిడిపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకులు కోట్ల రాఘవేంద్రారెడ్డి వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని 2వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు చికెన్ రాజు ఆహ్వానం మేరకు కొత్తపేట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాలకు టిడిపి యువనాయకులు కోట్ల రాఘవేంద్రారెడ్డి హజరై, స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం కోట్ల రాఘవేంద్రారెడ్డికి చికెన్ రాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోత్రికే వెంకటఫణిరాజు, ఓంప్రకాష్, విజయభట్ట్, ఉత్సవ నిర్వహకులు రఘు, శీను, సునీల్, పవన్, శ్రీనివాసరాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావిధానానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు రూపొందించాలి

– ఇంచార్జ్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పిఎస్ షా వలి ఖాన్




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జాతీయ విద్యావిధానం 2020కు అనుగుణంగా వర్సిటీలో పాఠ్య పుస్తకాలు రూపొందించాలని ఇంచార్జ్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పిఎస్ షా వలి ఖాన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో హైబ్రిడ్ (ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్)విధానంలో కంబైండ్ బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిఎస్ షా వలిఖాన్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంను అనుసరిస్తూ యూజీసి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ సబ్జెక్టుల్లో పాఠ్య ప్రణాళికలను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సబ్జెక్టులో యుపిఎస్‌సి, ఏపిపిఎస్‌సి, యూజీసి నెట్ సిలబస్‌ను దృష్టిలో పెట్టుకుని రూపొందించడంతో విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. సిలబస్ విద్యార్థులకు జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉండడంతో పాటు స్వయం ఉపాధి కల్పనకు అవకాశం ఉండాలన్నారు. అలాగే యూనివర్సిటీ రూపొందించిన పాఠ్యప్రణాళికలను రాష్ట్ర ఉర్దూ అకాడమి సహకారంతో ఉర్దూ మాధ్యమంలో అనువాదించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు సహాయపడేలా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, సభ్యులు, సిబ్బందికి ఆయన సూచించారు. ఈ సమావేశంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి లోకనాథ, వివిధ శాఖల బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, సభ్యులు, ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా. ఎస్ మహబూబ్ బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ రుతు లావణ్య సేవలు అభినందనీయం




దంపతులను సన్మానించిన సూపరింటెండెంట్, ప్రిన్సిపల్

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** డాక్టర్ రుతు లావణ్య సేవలు అభినందనీయమని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఏపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో శనివారం సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్, ఏపిజిడిఏ సభ్యులు ఘనంగా సన్మానించారు. బయో కెమిస్ట్రీ విభాగపు ప్రొఫెసర్, హెచ్‌ఓడి డాక్టర్ రుతు లావణ్య సేవలు మరపురానివని ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ అన్నారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఉస్మానియా కళాశాల విద్యార్థి ప్రతిభ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఝార్ఖండ్‌లో ఈ నెల 19నుంచి 21వరకు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఉస్మానియా కళాశాల విద్యార్థి ఎస్ ఆరిఫ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బెంచ్ ప్రెస్ 95కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఇదుకు గాను శనివారం కాలేజీలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అజ్రా జావేద్, ప్రిన్సిపల్ డా. సయ్యద్ సమీవుద్దీన్, హిందీ అధ్యాపకులు సలీమ్ బాషా, వ్యాయామ అధ్యాపకుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



మెడల్ సాధించిన విద్యార్థి ఎస్ ఆరిఫ్‌ను అభినందిస్తున్న దృశ్యం